
ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న కోవ లక్ష్మి


వాంకిడి: మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న నాయకులు

# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి

వాంకిడి, నవంబర్ 7: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని ఆ పార్టీ మండలాధ్యక్షుడు, జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బంబార,గోండ్ కోసార,కోసార గ్రామంలో ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మ్యానిఫెస్టో కర పత్రాలను ఓటర్లకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయ్యంలో పార్టీ అధ్యక్షుడు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బంబార సర్పంచ్ సయ్యాద్, అయూబ్, వాంకిడి సర్పంచ్ బండే తుకారం, సరాండి సర్పంచ్ కమలాకర్, సింగిల్ విండో వైస్ చెర్మన్ కొట్నక నేపాజీ, మాజీ ఎంపీటీసీ వినోద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సదాశివ్, కృష్ణాజి, సైలెందర్ తదితరులు ఉన్నారు.

### కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలి

రెబ్బెన, నవంబర్ 7: ఆసిఫాబాద్ నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి ని భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ ఛైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్ లు పిలుపునిచ్చారు. మండలంలోని కైర్‌గాం తో పాటు వివిధ గ్రామ పంచాయితి లలో మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గెలిస్తే అమలు చేసే పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ ఛైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గజ్జల సత్యానారాయణ, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు, రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు కుందారపు శంకరమ్మ, బీఆర్ఎస్ మహిళ మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ నాయకులు బోమ్మినేని శ్రీధర్, జుమ్మిడి అనంద రావు, అన్నపూర్ణ మురళీగౌడ్, మన్యం పద్మ ఉన్నారు.

## బేస్‌బాల్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

**రాష్ట్ర స్థాయికి ఐదుగురు విద్యార్థుల ఎంపిక**


గెలుపొందిన క్రీడాకారులతో పీడీ సారంగపాణి

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 7: జిల్లా కేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులం విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ తమ సత్తా చాటుతున్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కాసిపేటలో బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పీటీజీ గురుకులం విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని గురుకులం పీడీ సారంగపాణి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను గురుకులం ప్రిన్సిపాల్ సురేశ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ బాబు, ఉపాధ్యాయులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించారు.

## శిక్షణను సద్వినియోగించుకోవాలి

రెబ్బెన, నవంబర్ 7:విద్యార్థినిలు కరాటే శిక్షణలు సద్వినియోగం చేసుకొవాలని కరాటే మాస్టర్ చాపిడి కుమార్ సూచించారు. మండలంలోని గంగాపూర్ జడ్పీ హైస్కూల్ లో బాలికలకు డ్రాగన్స్ కుంగ్ పూ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం కాగా హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్ పాల్గొని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. కరాటే శిక్షణ అమ్మాయిలకు ఆత్మరక్షణ, క్రమశిక్షణ తో పాటు ఆరోగ్యం కపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉన్నారు.

## 9న న్యాయ విజ్ఞాన సదస్సు

రెబ్బెన, నవంబర్ 7: మండల కేంద్రంలోని రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డీగ్రీ కళాశాలలో 9న ఉదయం 9గంటలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎంఏ జాకీర్ ఉస్మానీ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి లీగల్ సర్వీస్ కార్యదర్శి యువరాజ పాల్గొని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ కోరారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సురేశ్ కుమార్

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 7:అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఈనెల 30న శాసనసభ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సురేశ్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచారంలో భాగంగా ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, ప్రకటనల కొరకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి త్వరగా అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, అకౌంటింగ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార అంశాలను వీడియో చిత్రీకరించడంతో పాటు ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, బంగారం, కానుకలు ఇతరత్రా అంశాల రవాణాను నియంత్రించేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద జరుగుతున్న తనిఖీలను వీడియో రికార్డ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సి - విజిల్, కంట్రోల్ రూమ్ ల ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని, సువిధ యాప్ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేపట్టే ప్రచార కార్యక్రమాలలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 597 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ఓటర్ స్లిప్పులు, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీకి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ అసెంబ్లీ స్థానానికి తొలి నామినేషన్

ఆసిఫాబాద్ టౌన్,నవంబర్ 07ః రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి మంగళవారం తొలి నామినేషన్ దాఖలైంది.ఈ నెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ సోమవారం వరకు ఎవరు నామినేషన్ వేయలేదని రిటర్నింగ్ అధికారి దాసరి వేణు తెలిపారు.కాగా మంగళవారం జైనూర్‌కు చెందిన స్వతంత్ర అభ్యర్థి సిడం దమ్ము తన నామినేషన్ పత్రాలను సమర్పించారని ఆయన తెలిపారు.


కొలాంగుడిలో ఏత్మాసార్‌పేన్‌కు పూజలు చేస్తున్న దండారి పూజారులు

## కొలాంగుడిలో ఘనంగా భోగి పూజ

కెరమెరి, నవంబర్ 7: మండలంలోని కొలాంగుడి గ్రామంలో దండారి వేడుకలను పురస్కరించుకొని పూజారులు మంగళవారం భోగి పూజ జరుపుకున్నారు. గుసస్సాడీలో ధరించే టోపి, రుద్రాక్షమాల, దుడ్డుతో పాటు సంప్రదాయ వాయిద్యాలు ఒకదగ్గర ఉంచి ఏత్మాసార్‌పేన్‌కు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం దండారి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దండారి బృందాన్ని మండలంలోని నాగల్‌గొంధి గ్రామస్తులు ఆహ్వానం మేరకు బుధవారం ఆ గ్రామానికి అథితులుగా వెళ్లనున్నట్లు దండారి పెద్దలు సిడాం పగ్గు, ముత్త, కట్టి తెలిపారు. వారం రోజుల పాటు సాగనున్న దండారి వేడుకలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొనుంది.

## 'సభను విజయవంతం చేయాలి'

జైనూర్ నవంబర్ 7: ఆసిఫాబాద్ కుమ్రం భీం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్స్ పక్కన ఉన్న క్రీడామైదానంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద సభను నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కనక యాదవరావ్ కోరారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇంతిలాల్, సహకార ఛైర్మన్ కోడప హన్నుపటేల్, పలువురు సర్పంచ్‌లు కార్యకర్తలతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , 14 ఏళ్లు తెలంగాణ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం నాడు ఢిల్లీ పార్టీల మెడలు వంచి, ప్రత్యేక తెలంగాణ తీసుకోచ్చిన మహా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు.ఆసిఫాబాదు కుమ్రం భీం జిల్లాలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను అందరు విజయంవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మడవి భీంరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుమ్రం భగవంతరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అబుతాలీబ్ ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెస్రం అంబాజి తదితరులు ఉన్నారు.

తిర్యాణి: నవంబర్ 7: జిల్లా కేంద్రంలోని ప్రేమల గ్రార్డెన్ పక్కన ఉన్న ఎస్పీఎం క్రీడామైదానంలో బుధవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను మండలంలోని ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మాండ్ల జగదీశ్ కోరారు.

## వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి

తిర్యాణి, నవంబర్ 7: విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్యశిబిరాలను విద్యార్థులు వినియోగించుకోవాలని ఆర్‌బీఎస్‌కే వైద్యులు కౌటిల్య, సబ్ యూనిట్ అధికారి నైతం శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని గురుకుల ఆశ్రమ పాఠశాలలో 30 పడకల వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని వైద్య,ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశానుసారం అన్ని ఆశ్రమ పాఠశాలల్లో వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయినిలకు సూచించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే సంబంధిత వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. అనంతరం 60 మంది విద్యార్థినులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు.ఆరుగురికి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో హెల్త్‌అసిస్టెంట్ పరుశురాం, ఫార్మాసిస్ట్ పద్మ, ఏఎన్‌ఎంలు కళావతి, రూప, ఆశ, అంగన్‌వాడీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.